## స్త్రీ పురుషులిద్దరూ ఒకరిపట్ల ఒకరు ఎలా వ్యవహరించాలి?

Key Term
**ἀλλήλους**
*allelois* = one another, each

**నీకు మేలు జరగాలని కోరుకుంటున్నావా?** అయితే యేసు ఒక అద్భుతమైన నియమాన్ని వెల్లడిపరిచాడు. "మనుష్యులు మీకెలాగు చేయవలెనని మీరు కోరుదురో ఆలాగు మీరును వారికి చేయుడి" (లూకా 6:31). యేసు పరస్పర సంబంధాలకు విలువనిచ్చాడు. ఇట్టి సూత్రము మరలా నూతననిబంధనలో ఎక్కడైనా చెప్పబడిందా?అవును,డజన్ల కొలది వాక్యభాగాలున్నాయి. వాటిలో ఈ క్రింది 24 చూద్దాము:

| | **ఒకరిపట్ల ఒకరిని గూర్చిన ఉద్దేశము** | **వాక్యభాగాలు** |
|---|---|---|
| 01 | ఒకనినొకడు ప్రేమించుకొనుడి | యోహాను 13:34 |
| 02 | ఒకనినొకడు క్షమించుకొనుడి | ఎఫెసీ. 4:32 |
| 03 | ఒకనినొకడు చేర్చుకొనుడి | రోమా 15:7 |
| 04 | ఒకనినొకడు సహించుడి | ఎపెసీ. 4:2 |
| 05 | ఒకనియందొకడు అనురాగము..ఒకని నొకడు గొప్పగా | రోమా 12:10 |
| 06 | ఒకనినొకడు వందనములు చెప్పుకొనుడి | 2కొరింథీ. 13:12 |
| 07 | ఒకనికి ఒకడు ఆతిథ్యము చేయుడి | 1పేతురు 4:9 |
| 08 | ఒకనిపట్ల ఒకడు దయా కనికరము కలిగివుండుడి | ఎఫెసీ. 4:32 |
| 09 | ఒకనినొకడు సణగుకొనకుడి | యాకోబు 5:19 |
| 10 | ఒకనికి విరోధముగా ఒకడు మాట్లాడుకొనకుడి | యాకోబు 4:11 |
| 11 | ఒకనినొకడు సేవించుడి | గలతీ. 5:13 |
| 12 | ఒకని భారములు ఒకడు భరించుడి | గలతీ. 6:2 |
| 13 | ఒకనినొకడు క్షేమాభివృద్ధి కలిగించుకొనుడి | 1థెస్స. 5:11 |
| 14 | ఒకనినొకడు ప్రతిరోజు ప్రోత్సహించుకొనుడి | హెబ్రీ 3:13 |
| 15 | ఒకనినొకడు ఆదరించుకొనుడి | 1థెస్స. 4:18 |
| 16 | ఒకనినొకడు తీర్పుతీర్చుట మానుడి | రోమా 14:13 |
| 17 | ఒకనినొకడు ప్రేమ కలిగివుండుడి | హెబ్రీ 10:24 |
| 18 | సత్కార్యములయందు ఒకనినొకడు ప్రోత్సహించుకొనుడి | హెబ్రీ 10:24 |
| 19 | ఒకనినొకడు ఆదేశించుకొనుడి | రోమా 15:14 |
| 20 | ఒకనినొకడు అబద్ధమాడకుడి | కొలస్సీ. 3:9 |
| 21 | ఒకనినొకడు బోధించి బుద్ధి చెప్పుకొనుడి | కొలస్సీ. 3:16 |
| 22 | పాపములను ఒప్పుకొని ఒకనికొరకు ఒకరు ప్రార్థన చేసికొనుడి | యాకోబు 5:16 |
| 23 | ఒకరిపట్ల ఒకరు ఐక్యతకలిగి జీవించుడి | రోమా 12:16 |
| 24 | ఒకనినొకడు లోబడియుండుడి | ఎఫెసీ. 5:21 |

ఎలియోస్ అనే గ్రీకు పదానికి “ఒకనినొకడు” లేదా “ప్రతి ఒక్కరూ” అని అనువాదముగా వుండి ‘పరస్పర ప్రక్రియ, సమానవైఖరి, ఇరువైపుల స్థితిగతి” అనే అర్థాలున్నాయి.

ఒకనినొకరికి అనే ఈ అమూల్యమైన సూత్రాలు త్రిత్వ సంబంధములో బహు స్పష్టముగా మనకు కనబడుతాయి. దైవత్రిత్వములో ముగ్గురు వ్యక్తులు సంపూర్ణ ఐక్యతతో పనిచేయుచున్నారు. స్త్రీ పురుషులిరువురు త్రిత్వానికి సమీపముగా వచ్చునట్లు మనము తప్పక ప్రయత్నించాలి.

యేసు ప్రార్థిస్తున్నాడు-

“వారియందు నేనును నా యందు నీవును ఉండుటవలన
వారు సంపూర్ణులుగా చేయబడి ఏకముగా వుందురు.. అప్పుడు లోకము తెలుసుకుంటుంది”
(యోహాను 17:23)

స్త్రీ పురుషులిద్దరూ ఐక్యత కలిగి ‘ఒకనినొకడు’ అను సూత్రాలను పాటించినప్పుడు లోకము గ్రహింపు లోనికి వస్తుంది. ఈ లోతైన పరస్పర సహవాసపు మాదిరి దేవుని రాజ్య సాధనముగా పనిచేస్తుంది!

**ఈ ఆదేశాలు వర్గబేధముగా స్త్రీ పురుషులకు విభజించి చెప్పబడినవి కావు**
**ఇవి క్రీస్తుయొక్క శిష్యులందరికి వర్తించేవిగా వున్నాయి!**

**ముగింపు**

“ఒకని నొకడు” అనే సూత్రాలు ఆధ్యాత్మిక ఆయుధాలు. ఈ ప్రయోగ సూత్రాలను ఆచరించువారు వివిధరకాల సాంప్రదాయ ప్రజలకు అతీతముగా కనిపిస్తారు. భూమిని తలక్రిందులుగా చేసే ఈ గొప్ప సహవాసపు సూత్రాలు ప్రపంచములోని ప్రతి మతానికి సవాలు విసిరేవిగా వున్నాయి. “ఒకనినొకడు” అనే ఈ ఆయుధాలను ధరించుకుని వాటిని కార్యాచరణలో పెట్టండి!

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?